ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

**బుధవారం, మార్చి 16, 2011**

**13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- IV నంబరు -- 1**

**శక సంవత్సరం - 1932, ఫాల్గుణం - 25**

## WEDNESDAY, THE 16th MARCH, 2011

**13 L.A. VII SESSION, VOL—IV No. - 1**

***25 - Phalgun, 1932 - S.E.***

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశం : పంతొమ్మిదవ రోజు)**

**బుధవారం, మార్చి 16, 2011**

సభ ఉ. గం. **9.00** లకు ప్రారంభమైనది

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమం
2. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి
3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు
4. సభా కార్యమ్రుం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
5. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
6. సభా సమక్షంలో ఉంచబడిన పత్రం
7. ప్రకటన
   సభ్యులకు ఆర్.ఐ.డి.ఎఫ్ పత్రాల జారీ గురించి
8. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)


---------

ఉ.9.00

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## బుధవారం, మార్చి 16, 2011

***

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

***

## సభా కార్యక్రమం

(సభ ప్రారంభం కాగానే కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు తమ స్థానాల నుంచి ముందుకు వచ్చి ... " జై తెలంగాణా, జై జై తెలంగాణా" " పార్లమెంటులో తెలంగాణా బిల్లును వెంటనే ప్రవేశ పెట్టాలి ", "తెలంగాణా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి" "తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి", " We want Telangana, We want Telangana", " తెలంగాణాపై సభలో చర్చ జరగాలి" అంటూ పదే పదే నినాదాలు చేస్తూ –" జయహో కాంగ్రెస్, తెలంగాణా విద్యార్థులపై పోలీసుల అత్యుత్సాహం నశించాలి" అని రాసి వున్న ప్లకార్డులను సభలో ప్రదర్శించారు. )

MR.DEPUTY SPEAKER: Your voice is loud. Please call back your Members. Please go back to your seats. You are all senior Members. Please go back to your seats. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

I am in receipt of Adjournment Motions.

Adjournment Motion given notice of by Sri Payyavula Keshav garu and others regarding the alleged allotment of land to SEZ near Shamshabad is disallowed.

(INTERRUPTIONS)

Please go back to your seats. You have met me yesterday. I will bring it up again in the B.A.C. I will give you opportunity. Let me talk with the other Floor Leaders also. Please go back to your seats.

Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the need to allocate additional funds for the welfare of the differently abled persons and the need to enhance the pension is disallowed.

(INTERRUPTIONS)

SRI AKBARUDDIN OWAISI (Chandrayana gutta): Sir, the House is not in order.

MR.DEPUTY SPEAKER: I have been requesting them to go back to their seats.

SRI AKBARUDDIN OWAISI: Sir, it is so embarrassing to the Government.

MR.DEPUTY SPEAKER: Please go back to your seats.

Adjournment motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the alleged diversion of SC/ST sub plan funds is also disallowed.

(INTERRUPTIONS)

Please go back to your seats. I request all of you to please go back to your seats. You also have a very decisive role to play. I request all of the Members to please go back to their seats.

(At that juncture, Members belonging to the Congress Party who were raising slogans like Jai Telangana, etc went back and resumed their seats)

Last adjournment motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the need to enhance pension and allocation of funds for the welfare of differently abled persons is also disallowed.

All the Adjournment motions are disallowed. Now we will move on to the Question Hour. Today we have quite a few important questions.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి ... రైతుల నోట్లో మట్టి కొట్టి బడా బాబులకు మేళ్లు , సెజ్‌లకు భూములు ఇచ్చి కూలీలుగా మారిన రైతులు, సెజ్‌లలో ప్రారంభం కాని పరిశ్రమలు అని రాసి వున్న పేపర్ బ్యానర్స్‌ను సభలో ప్రదర్శిస్తూ ... కాపాడండి, కాపాడండి ప్రభుత్వ ఆస్తులను కాపాడండి అంటూ గట్టిగా పదే పదే నినాదాలు చేశారు. )

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు) (మైకులేకుండా)ః బ్రాహ్మణి ఇన్ఫోటెక్‌కు రూ.3వేల కోట్ల విలువైన భూమిని ఈ ప్రభుత్వం ధారాదత్తం చేసింది సార్. దీని వెనక మంత్రి హస్తం వుంది .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఈ అంశాన్ని లేవనెత్తడానికి మీకు జీరో అవర్‌లో అవకాశం వస్తుంది. I will give you an opportunity. I will give you opportunity in the Zero Hour.

శ్రీ డి. నరేంద్రకుమార్ః రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వమంటే డబ్బులు లేవంటారు గానీ ప్రైవేటు వ్యక్తులకు మాత్రం వేల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను ఎలా ధారాదత్తం చేశారు సార్?

(INTERRUPTIONS)

Adjournment motion is disallowed. Let us move on with the business of the House. Yes, Question No. 3631 Minister for Municipal Administration……………..

## నక్షత్రపు గురుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు
## విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లు

ప్రశ్న నెం. 41(3631)

శ్రీ కూన శ్రీశైలం గౌడ్ (కుత్బుల్లాపూర్)– గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) సాధారణంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలకు, ప్రత్యేకించి హైదరాబాదులో అనేక మంది కేబుల్ ఆపరేటర్లు, వారి నిర్వహణా కేంద్రాల నుండి విద్యుత్తు స్తంభాలకు తమ కేబుళ్లను అమర్చిన విషయం వాస్తవమేనా;

ఆ) అందు మూలంగా ప్రజలు, అదే విధంగా లైన్‌మెన్లు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

ఇ) గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ భూగర్భ కేబుళ్లు వేసుకోవాలని కేబుల్ ఆపరేటర్లందరికీ ఉత్తర్వులు
జారీ చేసిన విషయం వాస్తవమేనా;

ఈ) అయితే, అట్టి ఉత్తర్వులను పాటిస్తున్న ఆపరేటర్ల సంఖ్య ఎంత, ఆ ఉత్తర్వులను పాటించని వారిపై తీసుకున్న
చర్య ఏమిటి?

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ యం. మహీధర్ రెడ్డి)ః

అ) అవునండీ . కేబుల్ ఆపరేటర్లు, కేంద్ర విద్యుత్తు పంపిణీ కంపెనీ లిమిటెడ్ విద్యుత్ స్తంభాలకు, గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ వీధి దీపాల స్తంభాలకు కేబుళ్లను అమర్చారు.

ఆ) ఈ కేబుల్ వైర్ల మూలంగా ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారని నివేదికలు అందాయి.

ఇ) లేదండీ. గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ అట్టి ఉత్తర్వులను జారీ చేయలేదు. అయినప్పటికీ, గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ కేబుల్ ఆపరేటర్లను వారి కేబుల్ వైర్లను భూగర్భంలోనే ఉంచాలని కోరుతున్నది.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## సభా కార్యక్రమం
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు .. కాపాడండి, కాపాడండి, ప్రభుత్వ ఆస్తులను కాపాడండి అంటూ నినాదాలు చేయసాగారు.)

MR.DEPUTY SPEAKER: It is not proper. I have already disallowed the adjournment motion.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): బ్రాహ్మణి ఇన్ఫోటెక్ కంపెనీకి వేల కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను ఏ విధంగా ధారాదత్తం చేశారు సార్? కంపెనీలకు పలు రకాల పేర్లు పెట్టి ప్రభుత్వ భూములను కాజేస్తున్నారు సార్!

MR.DEPUTY SPEAKER: Is this the matter of urgent public importance?

SRI D. NARENDRA KUMAR: Yes sir.

MR.DEPUTY SPEAKER: How can you call it a matter of urgent public importance? You should have talked during the General discussion on the Budget.

శ్రీ పి. కేశవ్: ఈ ప్రాజెక్టులో వేల కోట్ల రూపాయలను ప్రైవేటు వ్యక్తులకు దోచిపెట్టింది ఈ ప్రభుత్వం సార్. బడ్జెట్ సమావేశాలలో ఇంతకంటె ముఖ్యమైన విషయం ఇంకేముంటుంది సార్?

MR.DEPUTY SPEAKER: You could have used the opportunity to talk during the discussion on Budget and during the debates on the Demands.

శ్రీ డి. నరేంద్రకుమార్: రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వమని మేము అడిగితే మాత్రం కేంద్రం నుంచి రావాలని అంటారు, కానీ కావలసిన వాళ్లకు మాత్రం వేల కోట్ల రూపాయలు దోచి పెడుతున్నారు సార్ .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: అవునండీ, మీకు చర్చలో పాల్గొనే అవకాశం వచ్చినపుడు మీరు ఈ విషయంపై మాట్లాడాల్సివుండె.

శ్రీ డి. నరేంద్రకుమార్: ఒకటి కాదు, రెండు కాదు, వేల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారు, దీని వెనకాల ఒక మంత్రి హస్తం వుందని అంటున్నారు, ఆ మంత్రి ఎవరో చెప్పాలి సార్!

ఉ.9.10

స్కాలర్‌షిప్స్‌కు డబ్బులు లేవు. రైతులకు నష్టపరిహారం అడిగితే కేంద్రం నుండి రావాలని అంటారు. వారికి వేలాది కోట్ల రూపాయలు దోచి పెట్టారు. ఒకటి, రెండు కాదు రూ.3000కోట్లు విలువైన భూములను పందేరం చేశారు. పందేరం చేసిన మంత్రి ఎవరో చెప్పాలి సర్. ఇక్కడున్న మంత్రులా, బయట ఉన్న మంత్రులా చెప్పాలి.

MR.DEPUTY SPEAKER: It is not proper. The subject what you have chosen today cannot come under the ambit of adjournment motion. It is already disallowed. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. Let the business of the House go on. మీ సహచర శాసన సభ్యులు వేసిన ప్రశ్నలున్నాయి. Important questions are there today. You should use the opportunity.

(అప్పటికే పోడియం వద్దనున్న కొంతమంది తెలుగుదేశం శాసన సభ్యులు బ్రాహ్మణీ ఇన్‌ఫ్రా భూ బాగోతాన్ని బయట పెట్టాలి , కాపాడండి కాపాడండి ప్రభుత్వ ఆస్తులు కాపాడండి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

శ్రీ డి. శ్రీధర్‌బాబు(శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, ఈ రోజు క్వశ్చన్ అవర్‌కు సంబంధించి చాలా ముఖ్యమైన ప్రశ్నలున్నాయి. వాటిని ఉద్దేశించి వారు మాట్లాడితే బాగుంటుంది. డిమాండ్సులో వారు అనుకున్న అంశం గురించి మాట్లాడవచ్చు, లేదంటే జీరో అవర్‌లో మాట్లాడవచ్చు. సభా సమయాన్ని వృథా చేయవద్దని గౌరవ సభ్యులను కోరుతున్నాను. చాలామంది సభ్యులు కొన్ని అంశాల మీద ప్రశ్నలు వేశారు. వారంతా తమ ప్రశ్నల సమయం కోల్పోవడం జరుగుతుంది. దానిని దృష్టిలో పెట్టుకొని అందరూ సహకరించాలని కోరుతున్నాను. వారు చెప్పే అనేక అంశాల మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ మూవ్ చేయడం జరిగిందో, వారంతా వాటికి ప్రాధాన్యం ఇవ్వాలని అనుకుంటున్నారు. రాష్ట్రంలోని సమస్యలపై ప్రాధాన్యత ఇస్తారా లేక వ్యక్తిగత ఇష్యూలకు ప్రాధాన్యత ఇస్తారో వారి ఇష్టం. ఈ రోజు జీరో అవర్‌లో మాట్లాడమనండి. గౌరవ సభ్యులందరూ ఎదురు చూస్తున్నారు. అందరూ సహకరించాలని, క్వశ్చన్ అవర్ కూడా సరైన సమయంలో తీసుకుంటే డిమాండ్సుపై చర్చించుకోవచ్చు. ఒక్క డిమాండ్‌పై కూడా చర్చించలేదు. బడ్జెట్ సెషన్ అని సోదరులు చెబుతున్నారు. బడ్జెట్ సెషన్‌లో డిమాండ్సు మీద చర్చించవలసిన అవసరం ఉంది. దానిని దృష్టిలో పెట్టుకుని అందరూ సహకరించాలి.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Please call back your Members. ఈ విధంగా సభను స్తంభింప చేయడం సబబు కాదు. రోజుకో అంశం తీసుకువచ్చి సభను డిస్టర్బ్ చేస్తే ఎలా? It is not proper. Let us go into the Question Hour. Please call back your Members. It is not proper.

(పోడియం వద్దనున్న కొంతమంది తెలుగుదేశం శాసనసభ్యులు బయట పెట్టాలి భూబాగోతాన్ని, మంత్రి ఎవరో బయటకు రావాలి, బ్రాహ్మణీ ఇన్‌ఫ్రా భూ బాగోతాన్ని బయట పెట్టాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

The House is adjourned for half-an-hour.

(The House then adjourned at 9.15 am for half an hour)

ఉ.10-00

**(The House Re-assembled at 10.09** A.M. **with the Hon'ble Deputy Speaker in the Chair)**

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(కొంతమంది తెలుగుదేశం శాసన సభ్యులు తమ తమ సీట్లలో నిలబడి బ్రాహ్మణి ఇన్‌ఫ్రాకు ఇచ్చిన భూములను రద్దు చేయాలి, మంత్రి వెనుక ఉన్న కంత్రి ఎవరు, మంత్రికి భూబదలాయింపులు రద్దు చేయాలి, రూ.400 కోట్లు భవనమును ఉపయోగించుకున్న కంత్రి ఎవరు అనే ప్లకార్డులను సభలో ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR.DEPUTY SPEAKER: During the discussion on earlier debate, the Hon'ble Chief Minister had intervened and very specifically told the House that all the related matter will be reviewed. It is very substantial discussion we had. All the Hon'ble Members had given their opinions. The Government has come forward and specifically told that every project will be reviewed on need basis.

(ఈ దశలో కొంతమంది తెలుగుదేశం శాసన సభ్యులు పోడియం వద్దకు వచ్చి బ్రాహ్మణి ఇన్‌ఫ్రాకు ఇచ్చిన భూములను రద్దు చేయాలని, కాపాడండి కాపాడండి ప్రభుత్వ ఆస్తులను కాపాడండి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

ప్రతిదీ సెపరేట్ అంశంగా తీసుకు వస్తే సభను ఈ విధంగా జరుపుకోలేము. ప్రభుత్వం సభకు, మీ అందరికీ హామీ ఇచ్చింది. ప్రతి ప్రాజెక్టు రెవ్యూ చేసుకుని, అవసరాన్ని బట్టి భూకేటాయింపులు జరుగుతాయని అన్నారు.

ఉ.10.10

ప్రభుత్వం స్పష్టంగా మీ అందరికీ హామీ ఇచ్చింది. ప్రతి ప్రాజెక్టును రెవ్యూ చేసుకొని, అవసరాన్ని బట్టి భూ కేటాయింపులు జరుపుతామని మొన్న ముఖ్యమంత్రి గారు చెప్పారు. We will leave it at that.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దనే ఉండి సభకు అంతరాయం కలిగించసాగారు)

కశ్చన్ అవర్ వద్దా? వెరీ ఇంపార్టెంట్ క్వశ్చన్స్ ఉన్నాయి. You don't want the questions?

("We want JHC" అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

క్వశ్చన్స్ కోసం మూడు నెలల నుండి ప్రిపేర్ అయి ఉంటారు. ఏమిటండి? What is this? ..... Government has very categorically explained their stand on the Floor of the House. They said that they will review on every project on piece basis. ఇంకా ఏమి కావాలి?

(INTERRUPTIONS)

No, no, no. Please understand. ఇట్లా ప్రతి విషయాన్ని సభలోకి తీసుకొచ్చి సభను స్తంభింప చేయడం కరెక్ట్ కాదు. It is not proper at all. I have told you. I have gone through the record. The Hon'ble Chief Minister on behalf of the Government very categorically told this House that every project will be reviewed. రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులను రెవ్యూ చేస్తామని హామీ ఇచ్చారు. మళ్లీ ప్రతీది సింగిల్‌గా తీసుకొస్తే చేయలేరు కదా.

శ్రీ పి. కేశవ్ (మైక్ లేకుండా) : మీ ముందు పేపర్స్‌ని పెట్టమనండి. గవర్నమెంట్ రేవ్యూ చేసేది ఏమిటి సార్? గవర్నమెంట్ మీద నమ్మకం లేదు సార్.

( ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు "జాయింట్ హౌస్ కమిటీని వేయాలి" నినాదాలు చేయసాగారు)

DR.J. GEETHA REDDY(Minister for Major Industries): I can say something if the House is in order. సార్, కొద్ది రోజుల క్రితం, ఈ సెషన్‌లోనే సాక్షాత్తు ముఖ్యమంత్రి గారు ల్యాండ్ ఇష్యూస్ పై మాట్లాడుతూ, ఏ ల్యాండ్‌కి సంబంధించైనా అభియోగాలుంటే తప్పకుండా అన్నీ రెవ్యూ చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అది కూడా రెవ్యూ చేయిస్తాము. It is conveyed by the Chief Minister that all the lands will be reviewed. దాంట్లో భాగంగానే ఇది కూడా తప్పకుండా రెవ్యూ చేస్తాము సార్.

(INTERRUPTIONS)

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మీ దగ్గరున్న సమాచారాన్ని ప్రభుత్వానికి ఇవ్వండి. Every project will be reviewed ........

(INTERRUPTIONS)

సభ జరగాలి. Let us transact the business of the House.

(INTERRUPTIONS)

నిన్న ఇచ్చాగా. ప్రతి ఇష్యూ పైన ఈ విధంగా సభను స్తంభింప చేయడం కరెక్ట్ కాదు. జనరల్ డిస్కషన్‌లో మీరు పార్టిసిపేట్ చేసి చెప్పవలసింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

Please call back your Members. You don't want question hour.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

ఒక కంపెనీ గురించి మనం సభను మొత్తం స్తంభింప చేద్దామా? ఇది కరెక్ట్ కాదు. దయచేసి వినండి. ఒక ఇష్యూ పైన సభను పూర్తి స్తంభింప చేయడం కరెక్ట్ కాదు. Please go back. We will leave it at that. You come in a different form. I have also gone through the records. The Hon'ble

Chief Minister has assured that he will review every project. The land given to this project will be reviewed. Yes, Chief Whip garu .....................

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర): అధ్యక్షా, నాకు చాలా బాగా గుర్తుంది. సాక్షాత్తు ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం ద్వారా అలాట్ చేసిన భూములు ఎక్కడెక్కడున్నాయి, అవి సక్రమంగా ఉపయోగించబడుతున్నాయో లేదో చూసుకొని వాటన్నింటి మీద రెవ్యూ చేస్తామని ఈ సభలో హామీ ఇవ్వడం జరిగింది. గౌరవసభ్యులందరికీ తెలుసు. ఎవరికీ తెలియనిది కాదు. తెలిసి కూడా కావాలని, కేవలం రాజకీయం కోసం అల్లరి చేస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. మా ప్రభుత్వం కాని, ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు గాని, కాంగ్రెస్ ప్రభుత్వం గాని ఎక్కడైనా ఇలాంటి తప్పిదాలు జరిగితే తప్పనిసరిగా రెవ్యూ చేయడానికి సిద్ధంగా ఉందని పదే పదే చెప్పడం జరిగింది. గతంలో చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఐఎంజి స్పోర్ట్స్ కి భూములు కేటాయించే విధంగా మేము ఆలోచన చేయలేదు. ఏ ఉద్దేశ్యంతో భూములు కేటాయించామో, ఆ ఉద్దేశ్యం నెరవేరక పోతే దాని మీద రెవ్యూ చేయడానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పదే పదే చెప్పినప్పటికీ వారు కేవలం అల్లరి చేయడం కోసం ప్రయత్నిస్తున్నారు. సభా సమయాన్ని వృథా చేయడం కోసం, సభను నడవనివ్వకుండా చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. సభా సమయం చాలా విలువైన దని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రశ్నోత్తరాల సమయం చాలా విలువైనది. రాష్ట్రంలో ఉన్నటువంటి అనేక సమస్యలపై సభలో ఉన్నటువంటి సభ్యులు రకరకాల ప్రశ్నలు ప్రభుత్వాన్ని అడిగారు. ప్రభుత్వం ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పి రాష్ట్ర ప్రజానీకానికి మేలు జరిగే విధంగా సహకరించాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దనే ఉండి సభకు అంతరాయం కలిగిస్తూనే ఉన్నారు)

MR. DEPUTY SPEAKER: You can make an appeal. Please call back your Members. I will give you an opportunity. Please withdraw.

శ్రీ పి. కేశవ్ (మైక్ లేకుండా) : మైక్ ఇవ్వండి సార్.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : ఇస్తాను పదండి.

(ఈ సందర్భంగా టిడిపికి చెందిన శాసనసభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

ఉ.10.20

SRI D.SRIDHAR BABU: Speaker Sir, Point of clarification. Time and again ఎందుకంటే అక్కడ సీనియర్ శాసన సభ్యులు అశోక గజపతిరాజు గారు ఉన్నారు. రూల్ 316 మీద మీరు చాలా సార్లు రూలింగ్ ఇవ్వడం జరిగింది. ప్లకార్డులు, బ్యాడ్జెస్ విషయంలో ఎగ్జిబిట్ చేయమద్దని, అధ్యక్ష స్థానంతో అనుమతి లేకుండా ఎగ్జిబిట్ చేయవద్దని అన్నారు. I would like to remind. వారు తీసుకొచ్చిన ఎగ్జిబిట్స్ ఏ విధంగా ఉన్నాయి? Will it reflect the dignity of the House? ఆ రాతలు చూడండి. Will it safeguard and respect the dignity of the House? Decorum of the House should be respected.

(Interruptions)

What is those writings in the placards?

MR.DEPUTY SPEAKER: All of us should maintain restraint. మనమందరం కూడా సంయమనం పాటించాలి. దయచేసి సభా గౌరవాన్ని పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి. సభా గౌరవాన్ని కించపరచే విధంగా ఎవరూ మాట్లాడవలసిన అవసరం లేదు. Please do not display any placards in the House. Keshav garu, without going into the subject, please raise your demand.

శ్రీ పయ్యావుల కేశవ్: సార్, ఇంతకు ముందు మంత్రి గారు మాట్లాడుతూ ప్లకార్డులు పట్టుకరావద్దని చెప్పారు. చాలా మంచి సూచన చేశారు. అయితే సొంత పార్టీ శాసన సభ్యులు స్కాలర్‌షిప్పులు ఇవ్వాలని బ్యానర్లు పట్టుకొని వస్తే ఈ సలహాలు ఇవ్వలేని మంత్రి సార్ ఈయన. అటు స్కాలర్‌షిప్పుల డబ్బులు ఇవ్వలేరు, ఇటు సలహాలు ఇవ్వలేకపోయారు మంత్రిగారు.

MR.DEPUTY SPEAKER: Where are you going now?

శ్రీ పయ్యావుల కేశవ్: మంత్రి గారికి ఎందుకు చెప్పరు సార్? Why do you advise the members Sir? You advise the other side also. ప్రతిపక్ష పార్టీలకు చెప్పడానికి నీతి సూత్రాలు ఉన్నాయి, ఆ రోజు మంత్రి గారికి ఈ నీతి సూత్రాలు గుర్తుకు రాలేదా? సొంత పార్టీ శాసన సభ్యులకు చెప్పలేని మంత్రులు వీరు. ప్రతిపక్షాలకు నీతులు చెబుతారా సార్? మేం వారు చెప్పే నీతి సూత్రాలు వినడానికి ఇక్కడకు రాలేదు. మా పార్టీలో నాలుగు సార్లు, అయిదు సార్లు, ఏడు సార్లు శాసనసభ్యులుగా గెలిచిన వారున్నారు. సభా గౌరవాన్ని పెంచాల్సిన బాధ్యత మాకూ ఉంది. మీది మొద్దు ప్రభుత్వం, మొండి ప్రభుత్వం కాబట్టి మెడలు వంచాలంటే తప్పదు సార్ మాకు. ఇవన్నీ డెమోక్రటిక్ రైట్. ఇందాక మంత్రులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు సమీక్ష చేస్తామని చెప్పారు. ఇవన్నీ మేం అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను రెఫర్ చేస్తారు. ఈ ప్రభుత్వం 300 కోట్ల రూపాయల విలువైన 250 ఎకరాల భూమిని అక్రమంగా ఒక సంస్థకు కేటాయించింది. ఈ అక్రమ కేటాయింపుల ద్వారా బ్రాహ్మణి ఇన్ఫోటెక్‌కు ఇక్కడ కేటాయించి బెంగుళూరులో ఆస్తులు సంపాదించుకొన్నారని ఈ రోజు ఆరోపణలు లేవనెత్తిన నేపథ్యంలో చెబుతున్నారు. ఇపుడే కాదు, గత ఆరు సంవత్సరాల కాలంలో మేం ఎన్నో సార్లు ఈ అంశాలను లేవనెత్తాం. ఇదే విషయాన్ని పదే పదే ఈ ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాం. వీటితోబాటు ఇతర భూ కేటాయింపుల మీద కూడా సభలో చర్చ జరగాలని, అవసరమైతే జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ వేయాలని మేం ప్రధానంగా డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేస్తామంటున్నారని చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన కేటాయింపుల మీద రెవ్యూ చేస్తామని చెప్పిన రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత 22 కమిటీలను వేశారు. క్రీడల కోసం కేటాయించిన దాని మీద డబ్బులు రావని దానిని రద్దు చేశారు తప్ప మిగిలిన వాటిని ఈ ప్రభుత్వం కంటిన్యూ చేసింది.

MR. DEPUTY SPEAKER: You want the whole House to go into the allegations and counter allegations.

శ్రీ పయ్యావుల కేశవ్: అధ్యక్షా, వారు ముందుగా ఎలిగేషన్స్ చేశారు. I am only setting the records straight. ఇవాళ ఈ ప్రభుత్వం భూముల కేటాయింపులో రెవ్యూ చేస్తామంటే కుదరదు. పిపిపి ప్రాజెక్టుల పేరుతో రెవ్యూలు చేస్తే 450 కోట్ల రూపాయల నష్టం జరిగిందని రెవ్యూ అనంతరం ఈ ప్రభుత్వం దృ

ష్టికి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వ సమీక్షల మీద మాకు నమ్మకం లేదు. అది మరొక రూపంలో దోపిడీ అవుతుంది. శాసన సభా కమిటీని వేయండి లేదా శాసన సభాపతి ముందు రికార్డులు పెట్టండి.

MR. DEPUTY SPEAKER: That is the demand. Leave it at that. Minister garu that is the demand

(సభాధ్యక్షులు శ్రీ బొత్స సత్యనారాయణకు మాట్లాడే అవకాశం ఇచ్చినపుడు వారు మాట్లాడడానికి ఉద్యుక్తులవుతుండగా ప్రతిపక్ష సభ్యులొకరు "వోక్స్‌వ్యాగన్" అని కామెంట్ చేశారు)

శ్రీ బొత్స సత్యనారాయణ (రవాణా శాఖ మంత్రి): అధ్యక్షా, వోక్స్‌వ్యాగన్ సంగతి తెలుసు. మిగిలినవన్నీ తెలుసు. సిబిఐ ఎంక్వైరీ వేసే ధైర్యం మాకు ఉంది. మీ నాయకులమీద కోర్టులో కేసులు వేస్తే స్టేలు తీసుకొని చేసినట్లుగా మేం చేయడం లేదు. గౌరవం, సంప్రదాయంగా ఉంటే సంప్రదాయంగా ఉంటుంది. ఆ ధైర్యం మాకు ఉంది. అంతే గానీ, మీలాగా కోర్టులకు వెళ్లలేదు. అసలు విషయానికొస్తే, ఇంతకు ముందే గౌరవ మిత్రులు కేశవ్ గారు చెప్పారు. ఇవాళ పత్రికల్లో భూ కేటాయింపులు జరిగిన విషయాలు వచ్చాయని, ఇంకా చాలా జరిగాయని, వాటి మీద అన్యాయం జరిగిందని, వాటి విషయంలో నిగ్గు తేల్చడానికి సభా సంఘాన్ని వేయాలని కోరారు. నిన్న గాక మొన్న పత్రికల్లో చూశాను. మిత్రులు అశోక గజపతి రాజు గారు మిగిలిన కొంత మంది సభ్యులు ఆ విషయంలో హైకోర్టులో ''పిల్'' వేశారని చూశాను. అవకతవకలు జరిగాయని, వాటి మీద ఎసిబి ఎంక్వైరీ జరగాలని, విజిలెన్స్ ఎంక్వైరీ జరగాలని, నిజాలు నిగ్గు తేల్చాలని, ఎవరు తప్పు చేశారో వారిని శిక్షించాలని వారు వేసిన ''పిల్'' లోని సారాంశం. న్యాయస్థానంలో కేసు వేసిన తరవాత ఆ విషయానికి సంబంధించిన అంశాలు శాసనసభలో మనం చర్చించుకొనే అవకాశం ఉన్నదా, లేదా, అలా చేస్తే చట్టపరంగా సబ్‌జుడిస్ అవుతుంది కాబట్టి మీకేమైనా ఇంకా అనుమానాలు ఉంటే ఆ కేసుకే జత చేయండి. మీకు శాసన సభ మీద, సభా సంఘాల మీద విశ్వాసం, నమ్మకం ఉంటే హైకోర్టుకు ఎందుకు వెళ్లారు? ఇక్కడ మీరు ప్రజలచేత శాసన సభ్యులుగా ఎన్నుకోబడినా మీకు నమ్మకం లేదు కాబట్టే హైకోర్టుకు వెళ్లారు. ఒక పక్క హైకోర్టుకు వెళతారు, ఇంకొక పక్క శాసన సభా సంఘం వేయమంటున్నారు. ఏమిటి ఈ ద్వంద్వ వైఖరి? ఒక అంశం హైకోర్టులో ఉన్నప్పుడు, ఆ కేసుల మీద వాదోపవాదాలు జరగడానికి కేసును కోర్టు అనుమతించినపుడు ఆ విషయాలపై సభలో చర్చించవచ్చునా, చర్చించకూడదా అని లీగల్‌గా తమరు ఆలోచించి రూలింగ్ ఇవ్వండి. చర్చించవచ్చు అంటే దాని మీద చర్చ జరుగుతుంది. తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

(తెదేపా సభ్యులు తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని అధ్యక్ష స్థానాన్ని కోరసాగారు)

శ్రీ డి.శ్రీధర్ బాబు : అధ్యక్షా, ఈ విషయమై ఇంతకు ముందు పరిశ్రమల శాఖ మంత్రి గారు చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్ననే ఈ సభలోనే ప్రకటించడం జరిగింది. ప్రభుత్వం పారదర్శక విధానంతో, కార్యాచరణతో ముందుకు వెళ్లాలనే నిర్ణయంతో ఉన్నది కాబట్టే మంత్రి డా.గీతారెడ్డి గారు చెప్పారు. కేవలం రాజకీయం చేయడానికి ఈ సభా వేదికను ఉపయోగించుకుంటున్నారని నేను అంటున్నాను. ఎందుకంటే, ఇంతకు ముందే కేశవ్ గారు చెప్పారు. నాలుగు సార్లు, అయిదు సార్లు, ఏడు సార్లు శాసన సభ్యులుగా గెలిచిన వాళ్లు తమ పార్టీలో ఉన్నారని చెప్పారు. వారినందరినీ గౌరవిస్తాం. మొదటిసారి, రెండవ సారి శాసన సభ్యులుగా గెలిచి వచ్చిన వారికి శాసన సభలోకి ఏ విధమైన ప్లకార్డులు తీసుకురావచ్చో, తీసుకరాకూడదో ఆలోచించమని వారిని కోరాం. నాల్గవ సారి గెలిచి వచ్చాం, మా ఇష్టం వచ్చినట్లు రాసుకొని వస్తామంటే రాష్ట్ర

ప్రజలు చూస్తున్నారు, మేం మాత్రమే కాదు. సభలో ఏ విధంగా వ్యవహరించాలో మరొకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఇప్పటికే సంబంధిత మంత్రి గారు చాలా కేటగారికల్‌గా ఈ విషయంపై ప్రత్యేకంగా సమాధానం చెప్పడం జరిగింది. ఇప్పటికైనా సభా సమయాన్ని వృథా చేసుకోకుండా, ప్రశ్నోత్తరాలలో ముఖ్యమైన ప్రశ్నలపై చర్చను పూర్తి చేద్దాం. డిమాండ్లపై చర్చించేటపుడు వారు అనుకొన్న అంశాలపై కూడా మాట్లాడడానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి దయచేసి సహకరించాలని కోరుతున్నాను.

SRI PAYYAVULA KESHAV: We will agree ఒప్పుకుంటే కూడా మైక్ ఇవ్వరా సార్.

MR.DEPUTY SPEAKER: If you have agreed, well and good.

శ్రీ పయ్యావుల కేశవ్: ఒప్పుకొంటామన్నా మైక్ ఇవ్వకపోతే ఎట్లా సార్.

(సిపిఐ(ఎం) సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి మైక్ ఇవ్వాలని కోరారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీ ఒపీనియన్ కూడా తీసుకోవాలా ఈ ఇష్యూలో?

శ్రీ పయ్యావుల కేశవ్: మంత్రి గారు చెప్పిన దానికి ఒప్పుకుంటే కూడా మైక్ ఇవ్వకపోతే ఎలా సార్?

MR. DEPUTY SPEAKER: Mr. Keshav you are very smart. It is very clear. Adjournment Motion is disallowed. The Government has already clarified and reiterated once again by the Minister for Legislative Affairs.

SRI PAYYAVULA KESHAV: We will agree to what the Government has said.. We will submit only one more request to the Government.. దానికి కూడా మీరు మైక్ ఇవ్వకపోతే ఎట్లా?

MR. DEPUTY SPEAKER: If you have agreed, let us go on to the business of the House.

శ్రీ పయ్యావుల కేశవ్ : అందుకే ఒక రిక్వెస్ట్. We want to make one more appeal to the Government ప్రభుత్వానికి సహకరించడానికి మేం చేస్తుంటే మీరు సహకరించడం లేదు.

ఉ.10.30

సభ జరగడానికి ప్రభుత్వానికి సహకరిస్తాం అంటే కూడా మీరు వద్దంటున్నారు.

MR.DEPUTY SPEAKER: Only option in front of me is as if you all......

SRI P.KESHAV: You cannot dictate.

MR.DEPUTY SPEAKER: You don't say that. Only option left in the House is to go on to the Question Hour. If you don't want that, I will have the questions postponed and the House can be adjourned.

SRI P.KESHAV (without mike): We are requesting the Chair. మీరు దానికి సహకరించడానికి కూడా మైకు ఇవ్వకపోతే మీ ఇష్టం.

శ్రీ కె.సాంబశివరావు (కొత్తగూడెం) (మైకు లేకుండా) ః సార్, ఈ సమస్య చాలా తీవ్రమైన సమస్య. కాబట్టి సభా నాయకులందరి అభిప్రాయాలు కనుక్కోండి. దీని మీద ఒక హౌస్ కమిటీని వేయమనండి.

శ్రీ పి.కేశవ్ ః సార్, సహకరిస్తామంటే కూడా మైకు ఇవ్వకపోతే ఎట్లా?

MR.DEPUTY SPEAKER: You come in a different form, not through adjournment motion. On the Adjournment Motion, I cannot take the opinion of all the Floor Leaders.

శ్రీ పి.కేశవ్ ః సభ జరగడానికి సహకరిస్తామన్నా మైకు ఇవ్వకపోతే ఎట్లా సార్? మేమేమీ చేయలేం. మీరే సభను నడుపుకోండి సార్. Government has come forward….

MR.DEPUTY SPEAKER: Not on this issue. Whatever Government has clarified, it has also been reiterated once again. Leave it at that.

శ్రీ పి.కేశవ్ ః మేము చేతులు కట్టుకుని కూర్చుంటాము. మీరు, గవర్నమెంటు కలిసి సభను నడుపుకోండి. ఇంక ఇక్కడ మేము కూర్చోవడం ఎందుకు?

MR.DEPUTY SPEAKER: Leave it at that.

(శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుచే సభకు అంతరాయం)

ముద్దుకృష్ణమ నాయుడు గారూ మీరు సభలోకి ఇప్పుడు వచ్చారు. మీరు లేటుగా వచ్చి సలహా ఇస్తే ఎట్లా?

SRI D.NARENDRA KUMAR (without mike) ః Sir, I appeal to the Government.

MR.DEPUTY SPEAKER: What more appeal you want. I know what appeal you want to make.

శ్రీ పి.కేశవ్ ః సబ్జెక్ట్ లోకి వెళితే మళ్లా చాలా సమయం పడుతుంది కాబట్టి నేను అప్పీల్‌ను ఒక్క నిమిషంలో చెబుతాను.

MR. DEPUTY SPEAKER: That is what you promised me last time. You said that you will not discuss the subject but you went into the subject again. What is your demand? If you want to reiterate your demand, I will allow you. Please do not go into the subject.

SRI P. KESHAV: ( With out mike ) I want to make the records straight.

(ఈ సందర్భంలో శ్రీ జూలకంటి రంగారెడ్డి కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : వాయిదా తీర్మానం (టిడిపి) వారిచ్చారు రంగారెడ్డి గారూ. I can't allow you. s

శ్రీ పి.కేశవ్ : స్పీకర్ సార్, మంత్రి గారు మాట్లాడుతూ సబ్జెక్ట్ కోర్టులో ఉంది ఇక్కడ మాట్లాడటం భావ్యం కాదేమో అన్నారు. అసలు కోర్టుకు వెళ్లిన అంశాలేమిటో, ఇప్పుడున్న అంశమేమిటో మంత్రి గారు పరిగణనలోకి తీసుకోలేదు. అంటే ఈ సబ్జెక్ట్ సభలోకి రాకుండా ఉండటానికి అన్ని ప్రయత్నాలు చేసినట్లుగా కనబడుతున్నది. ఇంకొక విషయం. గొప్ప ఉదాహరణ ఏమిటంటే మన కళ్లముందు పార్లమెంటు ఒక పద్ధతిని సెట్ చేసింది. 2ఎ స్పెక్ట్రమ్ అంశం సుప్రీం కోర్టులో ఉండి, సిబిఐ ఎంక్వైరీ ఉన్నా కూడా పార్లమెంటు జెపిసి వేసింది. మంత్రి గారు అది తెలుసుకుంటే మంచిది. రెండవ విషయం కోర్టుకు మేము వెళ్లామని చెబుతున్నారు. ప్రభుత్వం మీద నమ్మకం లేదా, హౌస్ మీద నమ్మకం లేదా అంటున్నారు. మాక్కాదు. సొంత మంత్రి శంకర్రావు గారికి నమ్మకం లేక హైకోర్టుకి వెళ్లారు. అది మంత్రి గారు తెలుసుకుంటే మంచిది. రెండవది ఆయనకే నమ్మకం లేనట్లుగా ఉంది కాబట్టే కోర్టుకు వెళ్లమంటున్నారు.

MR.DEPUTY SPEAKER: You have said it straight.

SRI P.KESHAV: I want to make the records straight sir. సార్ మేము అడిగిన భూముల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయనేటువంటిది ప్రైమా ఫేసీ ఉందని గవర్నమెంటు భావించింది కాబట్టే రెవ్యూ వేస్తామని చెప్పారు. అంటే ప్రాథమికంగా తప్పులు జరిగాయని ప్రభుత్వం నమ్ముతుంది కాబట్టే రెవ్యూ చేస్తామని చెప్పారు. ఆ రెవ్యూ చేసే బదులు హౌస్ కమిటీ వేయమని మేము డిమాండ్ చేస్తున్నాం.

SRI D.SRIDHAR BABU: Sir I will straight the records. Keshav is a very smart and Senior Legislator. He is just digressing the topic. ఆ రోజు అనేక అంశాల పైన రెవ్యూ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి గారు చెప్పారని మంత్రి గారన్నారు (డా.జె.గీతారెడ్డి). Specific adjournment motion విషయంలో ఈ టాపిక్ వచ్చినప్పుడు అందులో ఆవశ్యకత ఉంటే తప్పకుండా తీసుకోవడం జరుగుతుంది. కేవలం పత్రికల్లో వచ్చినంత మాత్రాన ఆ పత్రికలు బైబిల్ కాదు, ఖురాన్ కాదు, భగవద్గీత అంత కంటే కాదు. వాటిని పట్టుకుని సభను అడ్డుకొని ఇస్యూ చేయడం సబబు కాదు. దయచేసి నేను చెబుతున్నాను. వ్యక్తిగత ఇస్యూస్ తీసుకుని వచ్చి రాజకీయం చేసి ఇబ్బంది పెట్టకుండా ఈ సభా సమయాన్ని వృథా చేయకుండా ముందుకు తీసుకు వెళ్లాలని కోరుతున్నాను. I just want to straighten the record. ఎందుకంటే కేశవ్ గారు సభను పక్కదారి పట్టించి ఆ అంశాన్ని హైలైట్ చేసే కార్యక్రమం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఏవైనా స్పెసిఫిక్ ఇస్యూస్ వస్తే, ప్రైమా ఫేసీగా ఏదైనా ఎవిడెన్స్ కనబడితే ప్రధాన అంశాలు ఏవైనా ఉంటే తప్పకుండా మేము ఆలోచన చేస్తామని అన్నారని గీతారెడ్డి గారు చెప్పిన విషయాన్ని సభ దృష్టికి మరొక్కసారి తీసుకు వస్తున్నాను. దయచేసి కేశవ్ గార్ని, గౌరవ సభ్యులను కోరుతున్నాను సభా సమయాన్ని వృథా కానీయకుండా క్వశ్చన్ అవర్‌ని కానీయండి. ముఖ్యమైన ప్రశ్నలున్నాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద కూడా ప్రశ్నలున్నాయి. ఇంకా డిమాండ్స్ ఉన్నాయి. ఒక్క డిమాండ్ మీద కూడా చర్చ జరగడం లేదు. బడ్జెట్ సెషన్ విషయంలో వారు 5 నిమిషాలు చెప్పడం జరిగింది. ఇదేమిటి అధ్యక్షా?

(శ్రీ పి.కేశవ్‌చే అంతరాయం)

MR.DEPUTY SPEAKER: You need to say with the Government on that issue.

శ్రీ పి.కేశవ్ (మైకు లేకుండా) : సార్, మంత్రి గారు స్పెసిఫిక్‌గా ఎవిడెన్స్ అడిగారు. రెండు నిమిషాల్లో ఫొటో కాపీలు కూడా వచ్చాక మీ దగ్గరకు పంపిస్తాను. మంత్రి గారు వాటి మీద ఏమి స్టాండ్ ఇస్తారో ఇవ్వమనండి. సభను వాయిదా వేయండి. మేము డాక్యుమెంట్లు ఇస్తాము అప్పుడు తిరిగి స్టార్ట్ చేయండి.

MR.DEPUTY SPEAKER: Leave it at that. There are no further clarifications from the Government side. Leave it at that. Government has been very categorical.

శ్రీ పి.కేశవ్ (మైకు లేకుండా) : ఇది బైబిల్ కాదు, ఖురాన్ కాదు (డాక్యుమెంట్లను చూపిస్తూ) ఇవి గవర్నమెంట్ డాక్యుమెంట్లు.

(ఈ సందర్భంలో కొంత మంది టిడిపి సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)
(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: I have given you an opportunity. You have expressed your stand. Again you want your members to come and disturb like this. You cannot disturb the House like this.

All the Questions are postponed.

Now the House is adjourned for half-an-hour.

( At 10-36 a.m. the House was adjourned for half-an-hour )

మ.12.30

(The House re-assembled at 12.32 P.M with the Hon'ble Deputy Speaker in the Chair.)

(సభ ప్రారంభమైన వెంటనే కొందరు తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు తమ స్థానాలను విడిచి స్పీకర్ పోడియం వద్దకు వెళ్లసాగేరు)

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రం

MR. DEPUTY SPEAKER: The Papers included in the Agenda are deemed to have been laid on the Table of the HouseouseH.

"A copy of the 48th Annual Administration Report of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2007-2008, as required Under Section 33 (4) of the Road Transport Corporati9on Act, 1950."

## ప్రకటన

## సభ్యులకు ఆర్.ఐ.డి.ఎఫ్. పత్రాల జారీ గురించి

MR. SPEAKER: I am to announce to the House that some of the Hon'ble Members have, still, not availed of the RIDF Identity Cards facility that we have provided to all the Hon'ble Members. The facility is being offered till the end of this week in the Committee Hall No. (2). I request once again the Hon'ble Members who have not availed the facility yet to please visit Committee Hall No. (2) and have their I.D Cards freshly issued with the RIDF Chip in it.

This is for the information of those Hon'ble Members who have, still, not utilized the facility so far.
JH

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

శ్రీ డి. నరేంద్రకుమార్ః సార్, కోట్ల రూపాయల విలువైన భూములు సార్. ఎవరి సొమ్మది. ప్రజల ఆస్తి సార్. స్పీకర్ సార్...జెఎలెసి సార్... మా డిమాండ్ సార్... (మైకు లేదు)

MR.DEPUTY SPEAKER: I think the Government is very clear. They have come forward. They have already mentioned. We have spent considerable time on the subject. I think we have already discussed.

శ్రీ డి. నరేంద్ర కుమార్ః గవర్నమెంట్ ఏం చెప్పింది సార్?

MR.DEPUTY SPEAKER: Government is very clear. మీకు కూడా ప్రభుత్వం నుండి స్పందన అనేది వచ్చింది. వారిచ్చిన సమాధానానికి మీరు కూడా సంతృప్తి చెందాలి. సభను ఈ విధంగా మనం ఆపుకుంటే ఏ మాత్రం ఉపయోగముండదండీ.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు సభ్యులు స్పీకర్ పోడియంను చట్టుముట్టి... రైతుల నోట్లో మట్టి కొట్టి బడా బాబులకు ' మేళ్లు ', సెజ్‌లకు భూములు ఇచ్చి కూలీలుగా మారిన రైతులు, సెజ్‌లలో ప్రారంభం కాని పరిశ్రమలు అని రాసి వున్న పేపర్ ప్లకార్డులను సభలో ప్రదర్శిస్తూ ... వేయాలి, వేయాలి – జెఎల్‌సి వేయాలి అంటూ గట్టిగా పదేపదే నినాదాలు చేయసాగారు)

శ్రీ డి. నరేంద్రకుమార్ః సార్, కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

MR. DEPUTY SPEAKER: That doesn't arise here at all. You come in a different form, if you want.

(తిరిగి తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు 'వెయ్యాలి, వెయ్యాలి – జెఎల్‌సి వెయ్యాలి' అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు)

ప్రభుత్వం వైపు నుండి ఆల్‌రెడీ మీకు రెండు, మూడు సార్లు సమాధానం చెప్పారు. మీ అందరికీ అప్పీల్ చేశారు.

శ్రీ డి. నరేంద్రకుమార్ః ఏం అప్పీల్ చేశారు సార్?

MR. DEPUTY SPEAKER: One more appeal you can make Chief Whip garu.

శ్రీ మల్లు భట్టి విక్రమార్కః అధ్యక్షా, హౌస్ ఒక్కసారి ఆర్డర్‌లో వుంటేనే నేను అప్పీల్ చేసేది కనీసం వారికి వినపడుతుంది. కాబట్టి, దయచేసి కూర్చోవాల్సిందిగా మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ఉదయం నుండి పదే, పదే మా లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గాని, లేకపోతే వీళ్లు ఏ అంశాన్నైతే మాట్లాడాలని కోరుకుంటున్నారో, ఆ అంశానికి సంబంధించినటువంటి పరిశ్రమల శాఖామాత్యులు గారు గాని చాలా స్పష్టంగా సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. 8 వ తారీకునాడు, సభలో చాలా స్పష్టంగా ఇటువంటి అలాట్‌మెంట్లు ఎక్కడెక్కడైతే వున్నాయో, ఆ అలాట్‌మెంట్లు ఏ ఉద్దేశంతో అయితే చేశామో, ఆ ఉద్దేశం నెరవేరకపోతే వాటన్నింటి మీద కూడా రెవ్యూ చేస్తామని చాలా స్పష్టంగా ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటను పదే పదే ఇద్దరు మంత్రులు మీ ద్వారా సభ దృష్టికి తీసుకువచ్చారు. కానీ, దురదృష్టమేమంటే ఈ విషయాలు వారి దృష్టికి వచ్చిన తరువాత కూడా... వారికి అర్థమైంది. దాని మీద ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో వుంది, రెవ్యూ చేయడానికి, పరిశీలన చేయడానికి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు చాలా చిత్తశుద్ధితో పనిచేయడానికి ముందుకు వచ్చారనేది అర్థమైన తరువాత కూడా కేవలం సభను నడవనీయకుండా అడ్డుపడి ఏదో రకంగా ఈ సభా సమయాన్ని వృథా చేయాలన్న ఆలోచనే తప్ప, వేరే ఆలోచన ఏ మాత్రం లేదు.

కానీ నేను ఇందాక మాట్లాడినప్పుడు, గౌరవ సభ్యులు సీనియర్ సభ్యులు శ్రీ పి.కేశవ్ గారు ఒక మాటన్నారు. రెవ్యూ చేసేటప్పుడు గతంలో కూడా ప్రభుత్వం ముందుకు వచ్చి అన్నీ రెవ్యూ చేసింది. కానీ, ఐఎంజి స్పోర్ట్స్‌కు సంబంధించిన విషయంలో మాత్రం దాంట్లో ముడుపులేమీ రావు కాబట్టి వదిలేశారని, ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. ఇది చాలా దురదృష్టకరం. డబ్బులేమీ రావని తెలిసిన తరువాత కూడా, దాంట్లో ఏమీ లేదని తెలిస్తే తెలుగుదేశం ప్రభుత్వానికి సంబంధించిన ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు **పేట్రావు, భిల్లీరావు** సంబంధించినటువంటి ఈ ఐఎంజి స్పోర్ట్స్‌కి కోట్ల రూపాయల ఖరీదు చేసే భూముల్ని ఎకరాకు కేవలం యాభై వేల రూపాయలకే 800 ఎకరాలు ఏ ఉద్దేశంతో, ఏ రకంగా ధారాదత్తం చేశారనేది మీ ద్వారా వారిని ప్రశ్నిస్తున్నాను. చాలా దురదృష్టకరమైన అంశం.

కోట్ల రూపాయల ఖరీదు చేసేటటువంటి భూముల్ని దాదాపు 800 ఎకరాలు గచ్చిబౌలిలో.. పీనట్స్ అంటే కేవలం 50 వేల రూపాయలకే అడ్డగోలుగా **పేట్రావ్, భిల్లీరావ్** అనే వ్యక్తులు ఎలా వుంటారో కూడా తెలియదు, ఐఎంజి స్పోర్ట్స్ అంటే ఏమిటో కూడా వాళ్లకు తెలియదు. అడ్డగోలుగా వాళ్లకు రిజిస్ట్రేషన్ చేసి వదిలేసిన దృష్టాంతాన్ని రెవ్యూ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలకు మేలు చేసే విధంగా తిరిగి తెస్తే, దాన్ని తప్పుబడితే ఇంతకంటే దురదృష్టకరమైంది మరొకటి లేదు. నేను మీ ద్వారా వారికి మరొక్కసారి మనవి చేస్తున్నాను. సభ నడవడం కోసం ఈ సభలో అనేక సభ్యుల ప్రశ్నోత్తరాలు అయిపోయాయి. అట్లాగే సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించిన డిమాండ్స్ మీద ఈ రోజు మనం మాట్లాడుకుంటున్నాము. ఈ రాష్ట్రంలో వున్న కోట్లాదిమంది నిరుపేద ప్రజలకు, దళితులకు, గిరిజనులకు, మైనారిటీలకు, బీసీలకు సంబంధించినటువంటి డిమాండ్స్ మీద మాట్లాడుకునేటటువంటి అవకాశముంది. కాబట్టి, దయచేసి మీరు కూడా ఈ డిమాండ్స్ సందర్భంగా నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు చేసినట్లైతే, ఆ వర్గాలకు మేలు చేసినవాళ్లమవుతాం. దయచేసి సహకరించవలసిందిగా మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. థాంక్యూ అధ్యక్షా.

(ఈ దశలో స్పీకర్ పోడియం వద్ద నున్న తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు తిరిగి 'జెపిసిని వెంటనే వెయ్యాలి' అని గట్టిగా నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

(ఈ దశలో అధికార పక్ష సభ్యులు కొందరు తమ స్థానాల వద్ద నిలబడి తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరసాగారు)

MR.DEPUTY SPEAKER: No, we will not allow any further discussion in the matter. It is not proper. Do not do that. Do not make allegations. What is your point? The Chief Whip is again making appeal.

శ్రీ పి. కేశవ్: స్పీకర్ సార్... వాళ్లకు మైకివ్వండి. (అభ్యంతరం వ్యక్తం చేస్తూ తమ స్థానాల వద్ద నిలబడ్డ అధికార పక్ష సభ్యులనుద్దేశించి)

(ఈ సందర్భంలో సిపిఎం పార్టీకి చెందిన సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి మరియు సిపిఐ పార్టీకి చెందిన సభ్యులు శ్రీ జి. మల్లేష్ గార్లు తమ, తమ స్థానాల వద్ద నిలబడి "మంచి సలహాలు ఇస్తాం సార్ – మాకు మాట్లాడేందుకు అవకాశమివ్వండి " అంటూ గౌరవ ఉప సభాపతిని అభ్యర్థించసాగారు)

MR.DEPUTY SPEAKER: We will not allow any further discussion on this. We will not allow anything further. Yes. The House cannot be taken by a few people. No. It is not proper.

(అంతరాయం కొనసాగింపు)

ఏ విధంగా అండీ? మీరు వాళ్లకే అప్పీల్ చేయండి. హౌస్ జరగాలనే కదా మనం కోరుకునేది. మల్లేష్ గారూ.. కూర్చోండి.

శ్రీ జి. మల్లేశ్ (బెల్లంపల్లి)ః గవర్నమెంట్‌కు మంచి సలహాలిస్తాం సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఔనండీ. గవర్నమెంట్ తరఫు నుండి ఆల్‌రెడీ క్లియర్‌కట్‌గా వాళ్లు మాట్లాడారు.

శ్రీ జి. మల్లేష్ః ప్రభుత్వానికి మంచి సలహాలిస్తాం సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఇప్పుడూ.. Government has already clarified their stand on this. ఒక్కసారి కాదు, రెండు సార్లు చెప్పారు. ఇంతకన్నా ఎక్కువ, I don't think there is anything much to say. You need to cooperate. Please cooperate. It is un-necessary deadlock.

(అంతరాయం కొనసాగింపు)

It is an unnecessary deadlock. Please call back your members. You talk about it in the right form when you get opportunity. Otherwise, it invites lot of troubles.

(తిరిగి స్పీకర్ పోడియం వద్ద నున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు " వెయ్యాలి.. వెయ్యాలి.. జెఎలోసి వెయ్యాలి" అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు)

మ.12.40

(అప్పటికే పోడియం వద్దనున్న కొంతమంది తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు "వెయ్యాలి.. వెయ్యాలి.. జేఎలేసీ వెయ్యాలి.. అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీకు ఏమి కావాలి? సభ జరగాలా వద్దా?

(అంతరాయం)

Please come in a different form, you can debate on it. ఈ విధంగా సభను స్తంభింప జేస్తే ఏ మాత్రం ఉపయోగం లేదు.

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Nothing will go on record. దయచేసి కూర్చోండి, Please ensure that the House will go on. సభా సమయాన్ని ఈ విధంగా వృథా చేయకండి. Please tell the Members to go back to their seats.

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Now, the House is adjourned to meet again at 9-00 AM tomorrow.

**(The House then adjourned at 12-42 PM to meet again at 9-00 AM on Thursday, the 17th of March 2011)**